సిద్దిపేటను రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలుపాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, జూన్ 12: విద్యారంగంలో సిద్దిపేటను రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలుపాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అధికారులకు సూచించారు. బుధవారం సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు,డిగ్రీ కళాశాలపై క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెన్త్ పరీక్షల్లో సిద్దిపేట పాఠశాలలు అద్భుత ఫలితాలు సాధించాయని ప్రశంసించారు. చిన్నకోడూరు ప్రభుత్వ స్కూల్‌లో పది మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించడం గర్వకారణమన్నారు. విద్యాసంవత్సరం మొదలైనందున పాఠశాలల భవనాలకు రిపేర్లు, పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, జూనియర్, డిగ్రీ కాలేజీలపై సమీక్ష జరిపారు. డీఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

పలు కుటుంబాలకు పరామర్శ

పలు కుటుంబాలను ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించి ఓదార్చారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రావణ్ అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ మాజీ ఉపాధ్యక్షుడు డప్పు బాబు తండ్రి డప్పు ఎల్లయ్య మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు (శ్రీనివాసరావు, చందర్‌రావు, మాజీ సర్పంచ్‌లు నర్సింహులు, రమేశ్ ఉన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

దుద్దెడలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

కలెక్టర్ మనుచౌదరి

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 12 : సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం కొండపాక మండలంలోని దుద్దెడ పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన బడిబాటలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఇటీవల టెన్త్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, నోట్‌బుక్స్ అందజేశారు. ఇటీవల టెన్త్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి ఇ.శ్రీనివాస్‌రెడ్డి, డీపీవో దేవకీదేవి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో వీరరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, మాధవిలత, మాజీ సర్పంచ్ మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలుగుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీ యొద్దీన్, ఎంఈవో సునీత, హెచ్ఎం కృష్ణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నప్సిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నంగునూరులో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి

నంగునూరు, జూన్ 12: సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డిని సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామిగౌడ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రవీంద్రారెడ్డి, పీఆర్టీయూ నాయకులు ఎర్ర పార్థసారథి, పంతం నరేశ్, కొత్తపల్లి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాగా చదివి ఊరుకు పేరు తేవాలి

చిన్నకోడూరులో 10జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ

చిన్నకోడూర్, జూన్ 12 : బాగా చదివి ఊరుకు మంచిపేరు తేవాలని జడ్పీ చైర్పర్సన్ రోజాశర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభించినట్లు తెలిపారు. బుధవారం చిన్నకోడూరు మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో టెన్త్ ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన పది మంది విద్యార్థులకు సన్మానం చేశారు. వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేశ్‌చంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు నడపడం జరగదు

చేర్యాల, జూన్ 12 : మండలంలోని చిట్యాలలో ఇక నుంచి బెల్ట్‌షాపులు నడపడం జరగదని సివిల్ ఎస్సై దామోదర్, ఎక్సైజ్ ఎస్సై సురేశ్ అన్నారు.గ్రామంలో బెల్ట్‌షాపులు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేస్తూ గ్రామ మహిళలు ఇటీవల చేర్యాల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయానికి తరలివచ్చి సమస్యను సంబంధిత అధికారులకు విన్నవించారు. బుధవారం గ్రామంలో సివిల్, ఎక్సైజ్ పోలీసులు మహిళలను గ్రామ ముఖ్య కూడలికి పిలిపించి ఇక నుంచి బెల్ట్‌షాపులు నడపడం జరగదని, బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వారిని హెచ్చరిస్తామన్నారు.కార్యక్రమంలో సివిల్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం పుణ్య కార్యం

- సేవా పరులకు నిలయం సిద్దిపేట
- మాజీ మంతి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట టౌన్,జూన్ 12 : అమర్‌నాథ్‌లో అన్నదానం పుణ్యకార్యం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు.సిద్దిపేట అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అమర్‌నాథ్‌కు తరలి వెళ్లే ఆహార పదార్థాల వాహన పూజ,శివ కల్యాణ మహోత్సవం స్థానిక శరభేశ్వర ఆలయంలో బుధవారం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌కు తరలి వెళ్లే ఆహార సామగ్రి వాహన పూజలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావుతో కలిసి ఆయన పాల్గొని వాహనాన్ని జెండా ఊపు ప్రారంభించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేట సేవా పరులకు ప్రతీక అని.. ఆధ్యాత్మిక దైవ సేవలో ఈ ప్రాంతం ముందుందన్నారు.మంచుకొండల్లో మంచు లింగం సన్నిధిలో అమర్‌నాథ్ సేవా సమితి అన్నదాన చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కల్వకుంట్ల వంశీధర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు సుందర్, బ్రహ్మం, నాగరాజు,ఎల్లం,నాయకులు మంకాల నవీన్‌కుమార్,మరుపల్లి శ్రీనివాస్ గౌడ్, శివకుమార్,అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు కోర్తివాడ లక్ష్మణ్, ఉప్పల భూపతి, మధుసూదన్,రత్నాకర్, కైలాసం, రమేశ్ పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌కు వెళ్లే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ మంతి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

కొమురవెల్లి : కొమురవెల్లిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కీర్తనాకిషన్

ధూళిమిట్టలో విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్న జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి



కోహెడ : బస్వాపూర్‌లో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కీర్తి

మోగిన బడిగంట

- జిల్లా వ్యాప్తంగా తెరుచుకున్న పాఠశాలలు

వర్గల్: తున్కిఖాల్సా ప్రభుత్వ పాఠశాల ముందు బారులు తీరిన విద్యార్థులు

బడిగంట మోగింది... పిల్లలు మళ్లీ బడిబాట పట్టారు. వేసవి సెలవుల అనంతరం బుధవారం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలు అందజేసి స్వాగతం పలికారు. వినూత్నంగా అక్కన్నపేట-భూంపల్లి మండలం కూడవెల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వెల్‌కమ్ జ్యూస్ అందజేశారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు స్కూల్ యునిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్
జూన్ 12

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో నూతనంగా చేరుతున్న విద్యార్థులు

జగదేవ్‌పూర్: బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పుస్తకాలు అందిస్తున్న ఎంపీపీ బాలలేశంగౌడ్

హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎంపీపీ మానస

రాయపోల్ : రాంసాగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న నోడల్ అధికారి సత్యనారాణరెడ్డి

గజ్వేల్ : బడిబాటలో పాల్గొన్న డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి

మిరుదొడ్డి : మిరుదొడ్డిలో విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్ పంపిణీ చేస్తున్న ఎంఈవో ప్రభుదాస్

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

జోర్‌వేస్టే ఈవెంట్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూన్ 12: పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. జీరోవేస్ట్ ఈవెంట్‌ను బుధవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్లాస్టిక్, పేపర్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించి, స్టీల్, ఆకులను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. స్టీల్‌ను ఉపయోగించడంతో చెత్త తయారుకాదని, ఆకులను వినియోగిస్తే దాన్ని ఎరువుగా మార్చుకునే అవకాశం ఉందని ఆమె వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ టి.మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు నళినిదేవి, రమాదేవి, భాగ్యారెడ్డి, రత్నమాల, రవీందర్, రాజు, సుప్రజ, లావణ్య, పద్మ, స్వర్ణలత, శ్రీనివాస్, కల్పన, రమేశ్, శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, శ్రీలత, లలిత పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌సాగుతో అధిక ఆదాయం

అవగాహన కల్పిస్తున్న ఏవో వసంతరావు

జగదేవ్‌పూర్, జూన్ 12 : ఆయిల్‌పామ్ సాగు చేస్తే రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి వసంతరావు సూచించారు. మండలంలోని తీగుల్‌లో బుధవారం అయిల్‌పామ్ రైతులకు శిక్షణతోపాటు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, ఏఈవోలు శరణ్య, భానుప్రకాశ్, కిరణ్, రైతులు సుధాకర్‌రెడ్డి, రాములు, మధు, వెంకటేశ్వరచారి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కళాశాల సమయానికి బస్సులు నడపాలి

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 12 : కళాశాల సమయానికి విద్యార్థులు చేరుకునేలా బస్సులు నడపాలని కోరుతూ కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బుధవారం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురవెల్లి, ఐనాపూర్, మర్పడగ, సిరిసనగండ్ల, కొండపాక గ్రామాల నుంచి కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సులు రావడం లేదన్నారు. దీంతో విద్యార్థులు కళాశాలకు ఆలస్యంగా చేరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత వేడుకలు

సిద్దిపేట టౌన్,జూన్12 : సిద్దిపేట సఖి కేంద్రం ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సఖి సెంటర్ సపోర్ట్ ఏజన్సీ వడ్డేపల్లి స్వరూపరాణి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో సఖి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

రాయపోల్, జూన్ 12 : దౌల్తాబాద్ మండలం ఉప్పర్‌పల్లికి చెందిన బెస్త అజయ్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఈవిషయం తెలుసుకొని బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బ అశోక్, మాజీ సర్పంచ్ చిత్తరిగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నాగరాజుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న జడ్పీటీసీ కొండల్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జూన్12: మద్దూరు, ధూళిమిట్ట తహసీల్ కార్యాలయాల్లో బుధవారం మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డ వివాహం కోసం ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా చేయూత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెట్కూరి కల్యాణికమలాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

భవన నిర్మాణం పూర్తి చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

హుస్నాబాద్, జూన్ 12: హుస్నాబాద్‌లోని మండల పరిషత్ కార్యాలయం కాంప్లెక్స్ ఆవరణలో చేపట్టిన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం డిగ్రీ, ఇంటర్ విద్యార్థులతో కలిసి నిర్మాణంలో ఉన్న భవనాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన గ్రంథాలయ భవనం పనులు ఇప్పటికీ ఇంకా పూర్తి కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జనవరిలో భవన నిర్మాణ పనులను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ గరిమాఅగర్వాల్ పనులు వేగవంతం చేయాలని, వెంటనే నిధులు మంజూరు చేస్తామని చెప్పి రూ.50లక్షల చెక్కు ఇవ్వగా నిధుల లేమీతో కాంట్రాక్టర్‌కు ఆ డబ్బులు అందలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు నిలిపివేశారని తెలిపారు.

అవగాహన కల్పించాలి

సిద్దిపేట, జూన్ 12: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్‌పీలు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, బస్తీ దవాఖాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రభాకర్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. శ్రీదేవి, డా. విజయరాణి, డా. శ్రీకాంత్, ఏహో రవీందర్‌రెడ్డి, సీసీ డేనియల్ పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్12: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన ధూళిమిట్ట మండలంలోని బెక్కల్‌లో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్‌కు చెందిన మంజరి నరేశ్ బైక్‌పై అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి వెళ్లి బీబీనగర్‌కు తిరిగి వస్తున్నాడు. బెక్కల్ గుట్ట సమీపంలో జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నరేశ్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన నరేశ్‌ను చికిత్స కోసం సిద్దిపేట లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

ఇసుక డంపునకు వేలం పాట

చేర్యాల, జూన్ 12 : మండలంలోని కమలాయపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపునకు ఆర్ఐ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో 15 ట్రాక్టర్ల ఇసుక డంపునకు గుత్తి వెంకటయ్య రూ.56 వేలు చెల్లించి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ తహసీల్దార్ హైమద్‌ఖాన్ ఆదేశాల మేరకు వేలం నిర్వహించామన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

నారాయణరావుపేట, జూన్ 12: మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ బాలకృష్ణ అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని నారాయణరావుపేట గ్రామ పంచాయతీ భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. అంతకుముందు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీవో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సంతోష్‌కుమార్, ఎంపీటీసీలు హరీష్, భాను, టీచర్లు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

వర్గల్,జూన్12 : గ్రామ పంచాయతీలల్లో నిధులు లేక తాము విధులు నిర్వహించలేకపోతున్నామని వర్గల్ మండలంలోని 27గ్రామపంచాయతీల కార్యదర్శులు బుధవారం సాయంత్రం ఎంపీడీవో విజయలక్ష్మి,ఎంపీవో ఖలీంలకు మొరపెట్టుకున్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వెంటనే నిధులు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట కలెక్టరేట్, జూన్12: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ గరిమాఅగర్వాల్ అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని బుధవారం వైద్యాధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులకు జూమ్ మీటింగ్‌లో ఆమె సూచించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. ఇంటి పరిసరాలు, దవాఖాన, హోటళ్లు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వ్యాపార దుకాణాల పరిసరాల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. మురుగుకాల్వల్లో క్రిమీ సంహారక మందులను పిచికారీ చేయించాలన్నారు. జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, డీపీవో దేవకీదేవి, జడ్పీ సీఈవో రమేశ్, ఎస్ఈఆర్‌డబ్ల్యూ శ్రీనివాస్‌చారి, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, డాక్టర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, వైద్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతి

చేర్యాల, జూన్ 12 : మండలంలోని ఆకునూరు గ్రామశివారు మాసిరెడ్డిపల్లికి చెందిన కత్తి లచ్చమ్మపోచయ్యల కుమారుడు కత్తి వేణు(30) బుధవారం మృతి చెందాడు.మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వేణు చికిత్స చేయించుకోవడంతో ఆరోగ్యంగా ఉండి తన పనులు తాను చేసుకుంటున్నాడు.ఇటీవల జరిగిన అసెంబ్లీ, ఎంపీ తదితర ఎన్నికల్లో సైతం గ్రామంలో చురుగ్గా పనిచేశారు.ఇటీవల మళ్లీ అనారోగ్యానికి గురైన వేణు హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. వేణు మృతిపై పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

స్తంభాల ఏర్పాటు పూర్తిచేయాలి

చేర్యాల, జూన్ 12 : పట్టణంలో కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించిన సీసీ డ్రైనేజీ పక్కనే నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాల పనులను ట్రాన్స్‌కో అధికారులు, కాంట్రాక్టర్ సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి కోరారు.బుధవారం పట్టణంలోని సీసీ డ్రైనేజీ పక్కనే ఏర్పాటు చేసేందుకు తీసుకువచ్చిన విద్యుత్ స్తంభాలు తదితర సామగ్రి, ప్రదేశాలను కౌన్సిలర్లతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రోడ్డు విస్తరణ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వల్ల ఇబ్బంది కలుగుకుండా చూడాలన్నారు. కౌన్సిలర్ ఆడెపు నరేందర్, ట్రాన్స్‌కో టౌన్ ఏఈ తప్రీబ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

సిద్దిపేట టౌన్,జూన్ 12 : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోనే అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాల పరిస్థితి ఏ మాత్రం బాగాలేదని.. అధికారులు వసతి గృహాలను పరిశీంచి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో శేషుకుమార్, ప్రవీణ్,మనోహర్,భాస్కర్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిద్దిపేట టౌన్, జూన్ 12 : అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ ఉపేందర్ బుధవారం వివరాలు వెల్లడించారు. సిద్దిపేట పట్టణంలోని శంకర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ తక్కువ ధరకు కొనుగోలు చేసి తన దుకాణంలో రేషన్ బియ్యాన్ని నిల్వచేశాడనే నమ్మదగిన సమాచారం అందిందన్నారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులతో దాడులు చేసి 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశామన్నారు.

సర్కారు బడికి ఎంపీటీసీ కుమారుడు

కొండపాక (కుకునూరుపల్లి), జూన్ 12 : ప్రభు